


## Releasing of Broacher:

On 25th August 2021, we released the broacher of the event & inform to all the nearby colleges and universities in & around the Srikakulam. Related photos & paper clippings attached here.




Releasing of IASc-LW Broacher

# బయోడైవర్సిటీపై వర్క్‌షాప్



**వర్క్‌షాప్‌నకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాళ్లు, నిర్వహణ కమిటీ**

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా గురువారం నుంచి మొదలు కానున్న లెక్చర్ వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపాళ్లు డాక్టర్ కె.శ్రీరాములు, డాక్టర్ జి.జనార్దన నాయుడు పిలుపునిచ్చారు.

బుధవారం కళాశాల సెమినార్ హాల్‌లో సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బెంగళూరు వారి సౌజన్యంతో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ (అటనామస్) కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'బయోడైవర్సిటీ అండ్ బయోప్రాస్పెరింగ్: ఎ ప్రయారిటీ అజెండా ఇన్ 21 సెంచరీ' అనే అంశంపై ఈ నెల 26 నుంచి 28 వరకు వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పలు వర్సిటీల నుంచి నిష్ణాతులైన ప్రొఫెసర్లు పాల్గొనే అరుదైన ఈ సెమినార్‌లో సైన్స్ లెక్చరర్లు, టీచర్లు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. వర్క్‌షాప్ కో–ఆర్డినేటర్, పురుషుల డిగ్రీ కళాశాల బయోటెక్నాలజీ హెచ్‌ఓడి ఎం.ప్రదీప్ మాట్లాడుతూ బయోడైవర్సిటీ, మెడిసినల్ ప్లాంట్స్, కంజర్వేషన్, యాంటీ వైరల్ మొక్కలకు సంబంధించిన లెక్చర్స్ ఉంటాయన్నారు. సైన్స్ అకాడమీ ఫెలోసెస్‌లలో ఒకరైన ప్రొఫెసర్ ఆర్.రాఘవేంద్రరావుతోపాటు నిష్ణాతులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ లెక్చరర్ డాక్టర్ రేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

**Paper Clipping of Broacher Releasing Event**

**Day-1: Inauguration followed of 04 Lectures on 26-08-2021:**

On 26th August 2021, by 9.30 am we started inauguration under the chairmanship of the Government Degree & PG College (Men)-Srikakulam principal Dr. G. Janardhana Naidu. In the event, the course convener Dr. R. R. Rao, Resource Persons Dr. M. Sanjappa & Dr. V. Sundaresan, Course Coordinator: Mr. M. Pradeep also took part.

10.00am – 11.15am: Dr. R. R. Rao Lecture on "Biodiversity & Bioprospection"

11.40am – 12.55pm: Dr. M. Sanjappa Lecture on "Floristic Diversity in India: An Over View

2.00pm – 3.15pm: Dr. V. Sundaresan Lecture on "Diversity Status, Distribution & Conservation Strategies of Indian Medicinal Plants"

3.40pm – 4.55pm: Dr. R. R. Rao Lecture on "Role of Plant Taxonomy in Medicinal Plant Research & Bioprospection"




**Dr. R. R. Rao, LW Convener Talking in Inauguration**



**Participants Attended to the Event**

సాక్షి
శ్రీకాకుళం



# ఔషధ మొక్కలపై పరిశోధన అవసరం

- ఐఎన్‌ఎస్‌ఏ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఆర్.రాఘువేంద్రరావు
- శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా వర్క్‌షాప్ ప్రారంభం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆర్.రాఘువేంద్రరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: దేశంలో అరుదైన ఔషధ జాతుల మొక్కలు ఉన్నాయని ఐఎన్‌ఎస్‌ఏ గౌరవ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఆర్.రాఘువేంద్రరరావు అన్నారు. ముఖ్యంగా హిమాలయాల్లో ఉన్న సంజీవని పర్వతాలపై వేలకొద్దీ ఔషధ మొక్కలు ఉన్నాయని, వీటిపై మరింత పరిశోధనలు జరగాలని అభిప్రాయపడ్డారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బెంగళూరు వారి సౌజన్యంతో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ (అటనామస్) కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'బయోడైవర్సిటీ మరియు బయోప్రాస్పెంగ్: ఎ ప్రయారిటీ అజెండా ఇన్ 21 సెంచరీ' అనే అంశంపై మూడు రోజుల లెక్చర్ వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. మహిళా డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తొలుత ప్రొఫెసర్ రాఘువేంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధన భావం పెరగాలన్నారు. మైక్రోబయాలజీ ఒక పెద్ద సముద్రం వంటిదని.. నిరంతరం శోధన, సాధన అవసరమన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కణితి శ్రీరాములు, డాక్టర్ గంటా జనార్దన్ నాయుడులు మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాపుల ద్వారా విద్యార్థుల్లో మరింత జ్ఞానం పెరుగుతుందన్నారు. వర్క్‌షాప్ కో ఆర్డినేటర్, పురుషుల డిగ్రీ కళాశాల బయోటెక్నాలజీ హెచ్‌ఓడీ ఎం.ప్రదీప్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జరగాల్సిన వర్క్‌షాప్ కోవిడ్ కారణంగా వాయిదా పడిందన్నారు.

తొలిరోజు ప్రొఫెసర్ ఆర్.రాఘువేంద్రరావుతో పాటు ప్రొఫెసర్ ఎం.సంజప్ప (ఐఎన్‌ఎస్‌ఏ సైంటిస్ట్, యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ బెంగళూరు), డాక్టర్ వి.సుందరీసన్ (ప్రిన్సిపల్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్–సీఐఎంఏపీ రీసెర్చ్ సెంటర్ బెంగళూరు) వక్తలుగా హాజరై బయోడైవర్సిటీ, ఔషధాలు, ప్లాంటేషన్, కన్జర్వేషన్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రేఖ, బాటనీ లెక్చరర్స్ ఎస్. రుద్రమదేవి, సీహెచ్ సునీత, జ్యోతిలక్ష్మి, శరణ్య పాల్గొన్నారు.

**Paper Clipping of First day Event**

## Day-2: 04 Virtual Lectures & Departmental Visits on 27-08-2021:

On 27th August 2021, by 1.00 am we started virtual lectures using Cisco WebEx Platform. 02 Resource Persons named Dr. D. J. Bhagya Raj, NASI Scientist & Prof. M. N. V. Prasad from University of Hyderabad delivered 04 Lectures. Detailed Below

10.00am – 11.15am: Dr. D. J. Bhagya Raj Lecture on “Microbial Inoculants for Human Welfare”

11.40am – 12.55pm: Prof. M.N.V. Prasad Lecture on “Biogeochemical Prospection-Recent Trends”

2.00pm – 3.15pm: Prof. M.N.V. Prasad Lecture on “Quality Tag for Healing Plants”

3.40pm – 4.55pm: Dr. D. J. Bhagya Raj Lecture on “Soil Biodiversity-Present Scenario”

On the same day, the course convener Dr. R. R. Rao visited the various departments of the college and interacted with faculty & students

సాక్షి
శ్రీకాకుళం

### 'ప్రయోగాలూ ముఖ్యమే'



ప్రాక్టికల్స్ ల్యాబ్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆర్.రాఘవేంద్రరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులకు సాధారణ చదువుతో పాటు ప్రాక్టికల్స్ కూడా ముఖ్యమేనని ఐఎన్ఎస్ఏ గౌరవ సైంటిస్ట్ కోల్‌కతా ప్రొఫెసర్ ఆర్.రాఘవేంద్రరావు అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బెంగళూరు వారి సౌజన్యంతో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ (అటనామస్) కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'బయోడైవర్సిటీ మరియు బయోప్రాస్పెక్టింగ్: ఎ ప్రయారిటీ అజెండా ఇన్ 21 సెంచరీ' అనే అంశంపై మూడు రోజుల లెక్చర్ వర్క్‌షాప్‌లో భాగంగా రెండో రోజు శుక్రవారం పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ ఆర్.రాఘవేంద్రరావు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. కళాశాలల్లో బయోటెక్నాలజీతోపాటు బోటనీ, జువాలజీ ల్యాబ్‌లను సందర్శించారు. విద్యార్థులతో బయోడైవర్సిటీ, ప్లాంటేషన్, వివిధ మెడిసినల్ ప్లాంట్స్ గురించి చర్చించి, వివరించారు. బెంగళూరు సీఎన్‌బీఆర్‌సీడీ సైంటిస్ట్ డాక్టర్ డీజే భాగ్యరాజ్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఎంఎన్‌వీ ప్రసాద్‌లు ఆన్‌లైన్‌లో రిసోర్స్ పర్సన్లుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. శనివారం సాయంత్రంతో మూడురోజుల వర్క్‌షాప్ ముగియనుంది.

**Day-3: 04 Lectures followed by Valedictory on 28-08-2021:**

On 28th August 2021, by 9.00 am we started lectures & by 4.00pm we completed. After that we started valedictory session. Prof. Kamaraju, Registrar of Dr. B. R. Ambedkar University-Srikakulam was the chief guest. The details of the Lectures and Valedictory along with photographs and Paper Clippings attached below.

9.00am – 10.15am: Dr. R. R. Rao Lecture on "Plant Nomenclature"

10.40am – 11.55pm: Dr. V. Sundaresan Lecture on "Role of Medicinal Plants in Human Welfare"

12.00 Noon – 1.15pm: Dr. M. Sanjappa Lecture on "Botanical Gardens: Centers of Ex Situ Conservation"

2.30pm – 3.45pm: Dr. V. Sundaresan Lecture on "Prospecting Medicinal & Aromatic Plants"

4.00pm – 5.00pm: Valedictory




Dr. V. Sundaresan, CIMAP-Bangalore Speaking in Valedictory Session




Dr. M. Sanjappa, Speaking in Valedictory Session



సాక్షి
శ్రీకాకుళం

2/3

# ఔషధ మొక్కలతో జీవనవృద్ధి

- బీఆర్‌ఏయూ రిజిస్ట్రార్ కామరాజు
- ముగిసిన బయోడైవర్సిటీ లెక్చర్ వర్క్‌షాప్

శ్రీకాకుళం న్యూకాలనీ: ఔషధ మొక్కల పెంపకం, వినియోగంతో జీవనవృద్ధి మరింత సాధ్యపడుతోందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తమ్మినేని కామరాజు అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బెంగళూరు వారి సౌజన్యంతో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల, మహిళా డిగ్రీ (అటనామస్) కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'బయోడైవర్సిటీ, బయోప్రాస్పెక్టింగ్: ఏ ప్రయారిటీ అజెండా ఇన్ 21 సెంచరీ' అనే అంశంపై జరిగిన మూడు రోజుల లెక్చర్ వర్క్‌షాప్ శనివారం సాయంత్రంతో ముగిసింది. మహిళా డిగ్రీ కళాశాల సెమినార్‌హాల్‌లో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఔషధ మొక్కలు నేటి జీవన విధానంలో భాగమయ్యావన్నారు. వీటి వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. బీఎస్ఐ డెప్యూటీ డైరెక్టర్, కోల్‌కత్తా ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ ఆర్.రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. మూడు రోజుల వర్క్‌షాప్‌లో ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తరఫున భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. వర్క్‌షాప్ కో–ఆర్డినేటర్ ఎం.ప్రదీప్ వర్క్‌షాప్ విశేషాలు, ఏర్పాట్లను వివరించారు. అంతకుముందు విద్యార్థులతో జీవవైవిధ్యం, ఆధునిక వైద్యంలో మొక్కల పాత్ర, వివిధ మెడిసినల్ ప్లాంట్స్ గురించి ప్రొఫెసర్ వి.సుందరేశన్, సైంటిస్ట్ ఎం.సంజప్ప తదితరులు ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దన్‌నాయుడు, డాక్టర్ రేఖ, బాటనీ లెక్చరర్లు ఎస్.రుద్రమదేవి, సీహెచ్ సునీత, పోలినాయుడు, రవిబాబు, పద్మజ, సునీత, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కామరాజు

**Paper Clipping of Valedictory Session**